సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 11 | నవంబర్ | 2024 | పేజీలు : 14



## కోట గుళ్ళు శిల్ప సంపద అద్భుతం



6 లో

## కుల గణనకు భారతీయ జనతా పార్టీ
# వ్యతిరేకం కాదు



- గత ప్రభుత్వం చేసిన సమగ్ర సర్వే రిపోర్టు ఎందుకు ఉపయోగించుకోవడం లేదు
- కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు జరగడం లేదు
- సన్నాలకు దొడ్డు వడ్లకు 500 బోనస్ చెల్లించాలి
- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

2 లో



## మహా అద్భుత కట్టడం
# రామప్ప దేవాలయం

వెంకటాపూర్(రామప్ప) నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: రామప్ప దేవాలయం మహా అద్భుత కట్టడమని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ అన్నారు. ఆదివారం మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా జడ్జి ఎస్. వి. పి.సూర్యచంద్ర కళ, సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్య లాల్, అదనపు సివిల్ జడ్జి జె.సౌఖ్య , జిల్లా ఎస్పీ శబరిష్ లు పూల బొకేలు మొక్కలతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు కోమాళ్లపల్లి హరీష్ శర్మ, మోహన

మిగతా 2లో..

**హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్**

**రామప్ప ను సందర్శించిన హైకోర్టు జడ్జి**

## సమగ్ర కుటుంబ సర్వే వివరాలు దాచి పెట్టిన కేసీఆర్

- కులగణన చేయని చేతకాని కేటీఆర్ ప్రజలను తప్పుదొవ పట్టిస్తున్నాడు
- హుజురాబాద్ ఎమ్మెల్యే నటనకు అస్కార్ అవార్డు తప్పకుండా ఇవ్వాలి
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



4 లో

# బీసీ ఓట్ల కోసమే కులగణన

- మహారాష్ట్ర ఎన్నికలలో కాంగ్రెస్ లబ్ది కొరకు కులగణన సర్వే
- బీసీలకు 42 శాతం ప్రకటించిన తరువాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి
- 60 ఏళ్ల పాటు బీసీలకు అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్
- చేతి గుర్తు కు ఓటు వేస్తే గొంతు కోసింది
- క్యాబినెట్లో మంత్రులను కూడా నింపుకోలేని సీఎం రేవంత్ రెడ్డి
- 500 బోనస్ ఇచ్చినట్లు చూపించు
- బీసీలను మోసం చేసిన రేవంత్ రెడ్డి బీసీ బిడ్డలకు క్షమాపణ చెప్పాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2 లో

### కుల గణనకు భారతీయ జనతా పార్టీ

# వ్యతిరేకం కాదు



భీమదేవరపల్లి, నవంబర్ 10, మేజర్ న్యూస్ : కుల గణనకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకం కాదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండలంలో రంగయ్యపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు పైడిపల్లి పృధ్వీరాజ్ గౌడ్ యువ మోర్చా మండల అధ్యక్షులు సింగం రాజేందర్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది . ఈ మధ్యకాలంలో వర్ష ప్రభావితం పిడుగు వల్ల ఎర్రజు రాధిక కుమారుడు అరుణ్ ఇల్లు దగ్ధం కాగా వారి కుటుంబ సభ్యులను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. ఆ కుటుంబానికి భరోసా అందించారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ కుల గణనకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకం కాదని కుల గణన గూర్చి ఇంటింటికి వెళితే 6 గ్యారంటీల సంగతి ఏంటని రైతులకు రైతు భరోసా, రుణమాఫీ పూర్తిగా మాఫీ కాలేదని, మహిళలకు 2500 రూపాయలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఏవని నిలదీస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం కెసిఆర్ హయాంలో సమగ్ర సర్వే నిర్వహించిందని మళ్లీ ఆ సర్వే తీసుకుంటే కొత్తగా ఈ కుల గణన అవసరం లేదని ప్రభుత్వం చిత్తశుద్ధితో సర్వే చేస్తే తప్పులేదని అడిగే ప్రశ్నలు సరిగా లేవని కెసిఆర్ సమగ్ర సర్వే రిపోర్ట్ ప్రభుత్వానికి అందించకుంటే దానికి అయిన ఖర్చు మొత్తం కెసిఆర్ నుండి వసూలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో రైతులు పండించిన పంటను కొనడానికి ప్రభుత్వం చిత్తశుద్ధి లేదని 20 లక్షల మెట్రిక్ టన్నులు కొనాల్సి ఉండగా కేవలం 95 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందని అక్టోబర్ నెల నుండి నవంబర్ 10వ తేదీ వరకు గడిచిన 40 రోజులలో కేవలం 95000 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేయడం రైతులకు 500 రూపాయలు బోనస్ ఎగవేయడానికి కావాలని తాత్సారం చేసిందని ఇప్పటికే చాలామంది రైతులు కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో దళారులకు వడ్డీకి పావు షేర్ చొప్పున అమ్ముకున్నారని విమర్శించారు.ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో 6 కోట్ల రూపాయలు మాత్రమే జమ చేశారని 220 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లో వేయాల్సి ఉండగా కొనుగోలు జరగక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఈ ప్రభుత్వమే వింతగా ఉంది . కాంగ్రెస్ ప్రభుత్వం తెలివిగా వడ్ల కొనుగోలు విషయం లో రైతులను ఇబ్బంది పెడుతున్నారు అని కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ విమర్శించారు . ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీమతి రావు పద్మ. జనపరెడ్డి సురేందర్ రెడ్డి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి . లక్కిరెడ్డి తిరుమల . దొంగల కొమరయ్య . మాచర్ల కుమార్ . సదానందం . అంబిర్ కవిత. మేకల రాజు. కాలర్ వికాస్. సింగం రాజేందర్ . వీరన్న .శ్రీనాథ్. అజయ్. రాము. శ్రీకాంత్. సంజయ్. అఖిల్. శ్రీను. అంజి తదితరులు పాల్గొన్నారు.



# మహా అద్భుత కట్టడం రామప్పదేవాలయం

మొదటి పేజీ తరువాయి..

మఠం ఉమాశంకర్లు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ మహా మండపంలో వారిని శాలువాలతో సన్మానించి ఆశీర్వ చనం అందజేశారు. ఆలయ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ రామప్ప దేవాలయం మహా అద్భుత కట్టడమని, 800 సంవత్సరాల క్రితమే అత్యద్భుతమైన టెక్నాలజీ తో నిర్మించారడానికి నీళ్లలో తేలే ఇటుకలు సాంగ్ బాక్స్ టెక్నాలజీ గర్భగుడిలోని లైటింగ్ ప్రతిదీ అత్యద్భుతం అని కొనియాడారు. ఇప్పటికంటే నాడే అడ్వాన్స్ టెక్నాలజీ ఆధునికత ఉండడానికి అప్పటి హై హీల్స్ మినీస్ కారడ్స్ ఇక్కడ రాయిలో సరిగమలు సూక్ష్మ రంధ్రాలు నిదర్శనం అని అన్నారు.జడ్జి దంపతులు ఆలయంలోని ప్రతి శిల్పమును ఫోటోలు వీడియోలు తీసుకున్నారు అనంతరం రామప్ప





చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సిహెచ్. పంచాక్షరీ, ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. వి. పి సూర్య చంద్ర కళ, హన్మకొండ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సిహెచ్. రమేష్ బాబు, వరంగల్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి వి. నిర్మల గీతంబా, సీనియర్ సివిల్ జడ్జి టి. కన్నయ్య లాల్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె. సౌఖ్య, జిల్లా ఎస్పీ శబ రీష్, ఆర్. డి. ఓ వెంకటేష్, డి.ఎస్పీ రవీందర్, సి. ఐ శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్.వినయ్ కుమార్, జనరల్ సెక్రెటరీ కె. సునీల్ కుమార్, ఎస్స్ సతీష్, తాసిల్దార్ సదానందం ఆర్ఐ రమేష్, న్యాయవాదులు, పోలీసు అధికారులు, రెవిన్యూ అధికారులు, కోర్టు సిబ్బంది, టూరిజం దేవాదాయ పురావస్తు శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# బీసీ ఓట్ల కోసమే కులగణన



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 10, బీసీ ఓట్ల కోసమే కులగణన అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్ ప్రకటించి సంవత్స రం అయిందని ఒక్కటైన అమలు చేసిందా అని ప్రశ్నించారు. బీసీ ల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు మాత్రం రద్దు చేసిం దని పేర్కొన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాల కు బలమైన వెన్నుపోటు పొడిచిందని అన్నారు. చేతి గుర్తు కు ఓటు వేస్తే గొంతు కొసిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ బంధు, రైతు బంధు ప్రవేశ పెట్టితే వాటిని రాం రాం చేసిందని పేర్కొన్నారు. జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొంటున్నారని ఎన్నికల్లో బీసీ ఓట్ల కోసమే కులగణన అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కులగణన సర్వే కోసం అధికారులు వెళ్లి తే 6 గ్యారంటీలు అడుగుతున్నారని అధికారులు నీళ్లు నములు తున్నారని తెలిపారు. ప్రభుత్వం పైన నమ్మకం లేకనే కులగణనకు వెళ్లిన అధికారుల ను ప్రజలు ప్రశ్నిస్తున్నారని చెప్పారు. మహారాష్ట్ర ఎన్నికల లబ్ది కొరకు కులగణన సర్వే అని పేర్కొన్నారు. మూడు లక్షల ఆదా యం ఉన్న బీసీ బిడ్డలకు ఫీజు రియంబర్స్ మెంట్ అని చెప్పారని ఎందుకు ఆలోచన చేయడం లేదన్నారు. బీసి బిడ్డ కు 10 లక్షల రుణం ఇస్తామని చెప్పారని , బీసీ ల సంక్షేమం కోసం 20 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారని బడ్జెట్ లో మాత్రం 8వేల కోట్లు పెట్టారని చెప్పారు. సర్పంచ్ లు బిల్లులు అ డిగితే కేసులు పెడుతున్నారని మంత్రులను క్యాబినెట్ లో భర్తి చేయలేదని ఎద్దేవ చేశారు. చేతి వృత్తులకు 4వేలు ఇస్తామన్నారని ఇవ్వలేదని వారికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. బీసీ లకు సబ్ ప్లాన్ చెప్పారని ఒక అడుగు ముందుకు పడిందా అని పేర్కొన్నారు. కులగణనను స్వాగతి స్తున్నామని ప్రజలు మాత్రం పథకాలకు కోత పెడుతారని భయపడుతు న్నారని చెప్పారు. మహారాష్ట్రలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడింది అంతా అబద్ధమని 500 బోనస్ ఇచ్చినట్లు చూపించాలని సవాల్ చేశారు. ప్రభుత్వ విధానాల పైన ప్రజలకు ప్రశ్నించే హక్కు ఉంటుందని, ప్రజలను ఒప్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. 6 0 ఏళ్ల పాట బీసీలకు అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, 60 ఏళ్లలో కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ కూడా ఏర్పాటు చేయలేదని దరిద్రపు చరిత్ర కాంగ్రెస్ ది అని అన్నారు. మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, శాసన మండలి బీఆర్ఎస్ సభా పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి , ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, నాగుర్ల వెంకటేశ్వర్లు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ , మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, గండ్ర వెంకట రమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని నరేందర్ , తాటికొండ రాజయ్య, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టర పట్టు..హైలెస్సా...



మంగపేట, నవంబర్ 10, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో వరంగల్ -2 డిపోకు చెందిన ఆర్ టి సి బస్సు మొరాయించింది. ఆదివారం ఉదయం మంగపేట నుంచి హన్మకొండ వెళ్లే సమయంలో బస్సు స్టార్ట్ అవ్వక పోవడంతో పలువురు ప్రయాణికుల మరియు గ్రామస్తుల సహాయంతో నెట్టారు. ఇది చూసిని వాహన దారులు కొందరు చలికాలంలో వాహనాలకు ఉదయం స్టార్టింగ్ ట్రబుల్ సమస్య ఎదురవుతుందని అంటుంటే, మరికొందరు పాత బస్సుల కారణంగా ఈ సమస్య ఎదురై ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడంలేదని అంటున్నారు.

## చెల్పూర్ సాంబమూర్తి దేవాలయంలో సత్యనారాయణ వ్రతాలు



గణపురం (రూరల్) నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: మండలం లోని చెల్పూర్ సాంబమూర్తి దేవాలయంలో కార్తీక మాస ఉత్సవా లను పురస్కరించుకొని ఈ నెల 14న సామూహిక శ్రీ అన్నవరం సత్యనారాయణ వ్రతాలు నిర్వహించనున్నట్లుఆలయ కమిటీ చైర్మన్, రాందాస్, ప్రభాకర్, వైస్, చైర్మెన్, జెట్టి. కనకరాజు. ఆలయ అర్చకులు. హరి రఘు శర్మ లు ఆదివారం తెలిపారు. ఆలయంలో వ్రతంలో కూర్చునే దంపతుల పేర్లు ముందుగా నమోదు చేసుకోవాలని వారి విజ్ఞప్తి చేశారు.

### జాగృతి పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చెన్నారావుపేట నవంబర్ 10 (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం 2003-04వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల్లో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, హరి ప్రసాద్, సత్య కుమార్, వెంకటేశ్వర్లు, రమేష్, బిక్షపతి, సాంబయ్య, సంతోష్, నరసయ్య, సాంబయ్య, శౌరి అసంతీన, సంగీత, విజయ, మంజుల, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ల కార్తీక దీపోత్సవానికి నూనె క్యాన్ ల వితరణ

గణపురం నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 15 శుక్రవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో నిర్వహించే దీపోత్సవానికి ఆంధ్రప్రదేశ్ తెనాలికి చెందిన మేకల వెంకయ్య బాబు, దేవేంద్ర, భూపాలపల్లికి చెందిన మండిగం రాజయ్య ,లత మంజు నగర్ కు చెందిన బొల్లెపల్లి వాసుదేవా చారి, రమణ గణపురం మండలం ధర్మారావు పేటకు చెందిన సభావట్ రాజీర్ నాయక్, పార్వతి శంకర్ నాయక్ సుమిత దంపతులు నూనె క్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్తీక దీపోత్సవానికి నూనె క్యాన్ లను అందజేసిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.







# గీత కార్మికుడిని పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్

ఖానాపూరం నవంబర్ 10,సూర్య మేజర్ న్యూస్ : వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుదరావుపేట గ్రామానికి చెందిన రేసు చిన్న వెంకన్న గౌడ్ అనే గీత కార్మికుడు ఇటీవల గ్రామ సమీపంలోని సంగేమ్ కాలువ ఐనపల్లి దగ్గర తాటి వనంలో వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా మోకుజారీ ప్రమాద వషాత్తు కింద పడగా తీవ్ర గాయాల పా డైనాడు. సమీపంలో ని తోటి గీత కార్మికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సంపేట ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆది వారం గాయపడిన గీత కార్మికుడు చిన్న వెంకన్న గౌడ్ ను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్,మాట్లాడుతూ గాయపడిన చిన్న వెంకట్ గౌడ్ వివరాలను ఎక్సైజ్, బీసీ కార్పొరేషన్ కు పంపించడం జరుగుతుందన్నారు. గాయపడిన గీత కార్మికుడు చిన్న వెంకన్న గౌడ్ కు ప్రభుత్వం వెంటనే హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలు మంజూరు చేయాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమం లో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సాధానందం గౌడ్, రాష్ట్ర



కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, బుదరావుపేట గౌడ సంఘం అధ్యక్షులు నారాగోని పరమేష్ గౌడ్,ఉపాధ్యక్షులు చిర్ర క్రాంతి కుమార్ గౌడ్, క్యాషియర్ మామూనూరి మహేష్ గౌడ్, తిరుపతి గౌడ్, ఎల్లాగౌడ్ ,నర్సంపేట,మోకుదెబ్బ ఖానాపురం మండల అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్,మేరుగు గంగాధర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే మల్లేశం గౌడ్,కార్యదర్శి కొండి రాము గౌడ్, గౌడ్,యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు ఎరుకొండ కర్ణాకర్ గౌడ్, మర్ద రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యమే ముఖ్యం

**వాకర్స్ కి ఆరోగ్య పరీక్షల నిర్వహణ**

**నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్**

నర్సంపేట నవంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని మిని స్టేడియం లో ఉదయం వాకర్స్ లకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. స్టేడియంలో ప్రతిరోజు వాకింగ్, రన్నింగ్ చేస్తున్న 117 మంది వాకర్స్ ఈ సందర్భంగా పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులువాకర్స్ ఇంటర్నేషనల్ 303 క్యాబినెట్






సెక్రెటరీ డాక్టర్ : పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహిస్తామని, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ఇతరులు అందరూ ప్రతి నెల రెండో ఆదివారం జరిగే ఉచిత బిపి షుగర్ పరీక్షలు చేయించుకొని ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ నూతన ఉపాధ్యక్షులుగా పుల్లూరి స్వామి గౌడ్, బాల్నే జగన్ , ఓర్సు తిరుపతి లను నియమించారు.ఈ యొక్క కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ గోలి దామోదర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు గోడిశాల భాస్కర్ గౌడ్ ,మునిగాల రవిచంద్రారెడ్డి,వీరబోయిన శ్రావణ్ కుమార్, మేడ రాము పాలడుగు రవి, అహ్మద్ ఈసాల లక్ష్మయ్య,బానోత్ శ్యామ్ సింగ్,ఆడెపు సదానందం, శ్యామ్ ప్రసాద్ మోతిలాల్ రాము నాయక్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## గ్రామాలలో కొనసాగుతున్న ఇంటింటి సర్వే

### పర్యవేక్షించిన ఎంపీడీవో నల్ల శ్రీవాణి, ఎంపీఓ అంబటి శ్రీధర్ రాజు



చెన్నారావుపేట నవంబర్ 10 (సూర్య మేజర్ న్యూస్): గ్రామాలలో కుల గణన సర్వే ఇంటింటికి కొనసాగుతుంది. ఆదివారం మండలంలోని 30 గ్రామాలలో ఎన్యుమరేటర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఇంటింటి సర్వేను చేపట్టారు. చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజులు గ్రామాలలో తిరుగుతూ ఇంటింటి సర్వేను పరిశీలించారు. అలాగే సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లకు, పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఆయేషా పర్వీన్, నరేందర్, కళ్యాణి, తిరుపతి, శశి కుమార్, ఈశ్వర్, సృజన్ కుమార్, రణధీర్, రషీద్, కిషోర్ కుమార్, ఎన్యుమరేటర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ ఆర్థిక సర్వేను పరిశీలించిన అధికారులు

చిట్యాల, నవంబర్ 10 మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాల లో నిర్వహిస్తున్న కుటుంబ ఆర్థిక సర్వేని ఆదివారం ఎంపీడీవో జయశ్రీ, తహసిల్దార్ నల్ల బెల్లి హేమాలు వేర్వేరుగా పరిశీలించారు. మండలంలోని దూ త్ పల్లి, కొత్తపేట,గోపాల్ పూర్ గ్రామాలలో ఇంటింటికి జరుగు తున్న సర్వే ను అధికారులు వెలిసి వెళ్లి పరిశీలించి ఎన్ను మారేటర్లు పనితీరును అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ సీజన్ పనుల వలన ఇంటి య జ మానులు లేకుంటే మళ్ళీ ఇంటికి వెళ్లి సర్వే చేయాల ని సూచించారు. ఎనుమారెటర్ చేస్తున్న సర్వే ను కుటుంబ వి వరాల బాను నమోదు చేసిన తీరు ను పరిశీలించి తగిన సూ చన లు చేశారు.

## బస్టాండ్ ఆవరణలో గుంతల పూడ్చివేత



గణపురం నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య:భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో ఆదివారం గణపురం బస్టాండ్ ఆవరణలో గుంతలను పూడ్చివేశారు. వర్షాల వల్ల గుంతలు ఏర్పడి బస్సులు లోపలికి రావడం ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడడంతో ఎమ్మెల్యే గండ్ర ప్రత్యేక చొరవ తీసుకొని మొరం తో గుంతలను పూడ్చివేసి లెవెలింగ్ చేశారు. బస్టాండ్ లోకి ఎలాంటి ఇబ్బంది లేకుండా బస్సులు వెళ్లేలా గుంతలు పూడ్చి వేయడంతో ఆర్టీసీ డ్రైవర్లు స్థానికులు హర్షం వ్యక్తంచేశారు ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో చేపట్టారు.

# కస్తూర్బా, మోడల్ స్కూల్ హాస్టల్ లను సందర్శించిన జిల్లా కలెక్టర్

చెన్నారావుపేట నవంబర్ 10 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయం, అమీనాబాద్ గ్రామంలోని మోడల్ స్కూల్ లో ఉన్న బాలికల సంక్షేమ హాస్టల్ ను జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఆకస్మికంగా సందర్శించారు. ఆదివారం హాస్టల్లను సందర్శించి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో ఆమె స్వయంగా మాట్లాడారు. ఫిర్యాదుల పెట్టెలను తెరిపించి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ హాస్టల్ లో కొన్ని గదుల్లో ఫ్యాన్లు మరమ్మతులకు గురయ్యాయని, ప్రధాన రహదారి నుండి హాస్టల్ వరకు సిసి రోడ్డు వేయించాలని, డ్రైనేజీ శుభ్రం చేయించాలని, చదువుకోవడానికి





స్టడీ చైర్స్, స్నానాలు చేయడానికి వేడినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. దీంతో ఆమె వెంటనే కట్టెల సహాయంతో ప్రతిరోజు వేడి నీటిని స్నానం చేయడానికి విద్యార్థినిలకు హాస్టల్ నిర్వాహకులు అందించాలని హాస్టల్ స్పెషల్ ఆఫీసర్లకు సూచించారు. అలాగే హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. అదేవిధంగా హాస్టల్ల చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రామ్ రెడ్డి, చెన్నారావుపేట తహసిల్దార్ ఫణి కుమార్, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, గిర్ధావర్ మహమ్మద్ రషీద్, పంచాయతీ కార్యదర్శి నిట్టు, ఏఎన్ఎం రోజా, ఉపాధ్యాయునీలు, విద్యార్థినిలు, పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే వివరాలు దాచి పెట్టిన కేసీఆర్

**కులగణన చేయని చేతకాని కేటీఆర్ ప్రజలను తప్పుదొవ పట్టిస్తున్నాడు**

**హుజురాబాద్ ఎమ్మెల్యే నటన కు అస్కార్ అవార్డు తప్పకుండా ఇవ్వాలి**

**అతి పెద్ద నగరాన్ని 6 ముక్కలు చేసిన ఘనత బీఆర్ఎస్ దే**

**ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి టాక్స్ కట్టని, పత్రాలు లేని భవన్ లో కూర్చొని మాట్లాడిన కేటీఆర్**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



హనుమకొండ, నవంబర్ 10, సూర్య న్యూస్, సమగ్ర కుటుంబ సర్వే వివరాలు కేసీఆర్ దాచి పెట్టితే కులగణన చేయలేని చేతగాని కేటీఆర్ ప్రజలను తప్పుదొవ పట్టిస్తున్నాడని వరంగల్ పశ్చిమ ఎ మ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు . ఆదివారం డిసిసి భవన్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని ఖజ్జా చేసి భవనం కట్టుకొని కనీసం పన్ను కట్టలేని కార్యాలయంలో కూర్చొని మాట్లాడిన కేటీఆర్ కు సిగ్గు లేదన్నారు. ఉన్నత చదువులు అని చెప్పుకునే కేటీఆర్ నీ భాషే సంస్కారాన్ని తెలుపుతుందని తెలిపారు. అధికారం పోయినా కూడా కేటీఆర్ భాష , యాస మారలేదన్నారు. 10 ఏళ్లలో ప్రళయలు సృష్టిస్తే 10 నెలలుగా ప్రక్షాళన చేస్తున్నామని చెప్పారు. ఉప ఎన్నికల కోసం హుజురాబాద్ లో దళిత బంధు ఇచ్చి మిగిలిన నియోజకవర్గాలకు మొండి చేయి చూపించింది బీఆర్ఎస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. దళిత బంధు పథకాన్ని అన్ని నియోజకవర్గాల్లో ఎం దుకు అమలు చేయలేదని తెలిపారు. హుజురాబాద్ ఎమ్మెల్యే నటనకు అస్కార్ తప్పకుండా ఇవ్వాలని ఎద్దేవ చేశారు. గతంలో వరంగల్ జిల్లాకు ఇచ్చిన వాగ్దానాలు ఎన్ని నెరవేర్చావని ప్రశ్నించారు. ఉద్యమ కాలంలో నీ ఇంట్లో ఎంత మంది మరణించారని, దేశ విదేశాల్లో ఉన్న వాళ్ల ను రప్పించి చేసిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఎందుకు ప్రజలకు చూపించలేదని ప్రశ్నించారు. దళితులకు ఇస్తామన్న మూడు ఎకరాల భూమి, కేజీ టూ పిజీ ఉచిత విద్య , దళితుడిని ముఖ్యమంత్రి ని చేస్తామన్న మాట ఏమైందని ప్రశ్నించారు. పట్టుమని ఏడాది కాకముందే ప్రభుత్వం పై అక్కసుతో విష పూరిత పద జాలాలు ఉపయోగించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట లో సర్వేను తనిఖీ చేసిన వరంగల్ అడిషనల్ కలెక్టర్ విజయ లక్ష్మి



వర్ధన్నపేట నవంబర్ 10 (మేజర్ న్యూస్ సూర్య ): వర్ధన్నపేట పురపాలక సంఘంలో సర్వే ను తనిఖీ చేసిన వరంగల్ అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వర్ధన్నపేట పురపాలక సంఘం నందు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేను 11వ వార్డు, 7 వ వార్డులో ఎన్యుమరేటర్లు సర్వే చేసే నమూనాను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఇమ్మడి. సుధీర్ కుమార్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ అసిఫ్ , ఎన్యుమరేటర్ సూపర్ వైజర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేలో ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి



వర్ధన్నపేట.నవంబర్10(మేజర్ న్యూస్ సూర్య): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల, ఇల్లంద గ్రామాలను వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తనిఖీ చేసినారు.సర్వే నమూనా పరిశీలించారు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎంపీడీవో జి. వెంకటరమణ , సూపర్వైజర్ వేణు, రమేష్ , కార్యదర్శులు రామారావు, మున్సిపల్ కమీషనర్ ఇమ్మడి. సుధీర్ కుమార్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ అసిఫ్ , ఎన్యుమరేటర్ సూపర్ వైజర్ బుస్స శ్రీనివాస్ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు ఘనస్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు



స్టేషన్ ఘనపూర్, నవంబర్ 10,మేజర్ న్యూస్(సూర్య): హన్మకొండ లోని పార్టీ కార్యకర్తల సమావేశని వెళ్తున్న క్రమంలో బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి,ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావును జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ వద్ద మాజీ ఎమ్మెల్యే తాటికొండ ఆధ్వర్యంలో బీఆర్ ఎస్ శ్రేణులు ఆదివారం ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా కేటీఆర్ ను శాలువలతో సన్మానించి పూల బొకే అందజేసి సీఎం. సీఎం అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా స్టాండింగ్ ఛైర్మెన్ మారపాక రవి,మాజీ వేలేరుజడ్పిటిసి చాడా సరితా రెడ్డి,మాజీ కుడా డైరెక్టర్ ఆకుల కుమార్, మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్,జిల్లా నాయకుడు కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్,రంగు హరీష్,యూత్ నాయకులు మారపల్లి ప్రసాద్,గుండె మల్లేష్,గాదె రాజు,బీఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాలలో కుల గణన సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి

### గ్రామాల్లో ఇంటింటి సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్

చెన్నారావుపేట నవంబర్ 10 (సూర్య మేజర్ న్యూస్): సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన ఇంటింటి సర్వేను గ్రామాలలో పారదర్శకంగా చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి అన్నారు. ఆదివారం మండలంలోని చెన్నారావుపేట గ్రామంలోని నెంబర్ వన్ కాలనీ, ఖాదర్ పేట, అమీనాబాద్ గ్రామాలలో ఇంటింటికి చేపడుతున్న కుటుంబ సర్వేను ఆమె





పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ప్రతిరోజు ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సర్వేను చేపట్టాలన్నారు. ఇంటింటి సర్వే విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేయవద్దు అన్నారు. సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్లకు, సిబ్బందికి గ్రామాలలోని ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. అలాగే ఎన్యురేటర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి, చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్, చెన్నారావుపేట మండల నోడల్ ఆఫీసర్, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, గిర్దావర్ మహమ్మద్ రషీద్, సూపర్ వైజర్లు నరేందర్, సృజన్ కుమార్, తిరుపతి, పంచాయతీ కార్యదర్శులు రంజిత్ కుమార్, వీరన్న, నిట్టు, ఎన్యుమరేటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితా ప్రత్యేక సవరణను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



దేవరుప్పుల నవంబర్ 10 (మేజర్ న్యూస్ సూర్య):జనగామ జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ 2025 కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో గల ప్రభుత్వ హైస్కూల్ వద్ద ఉన్న పోలింగ్ స్టేషన్ లు 245, 246, 247, 257 లను పరిశీలించి బూత్ స్థాయి అధికారులకు మార్గదర్శకాలు అందించారు. ఓటరు నమోదు మార్గాలు ఓటర్స్. ఈసీఐ.జీవోవి.ఇన్ వెబ్సైట్ ద్వారా ఓటర్స్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా కూడా సులభంగా నమోదు చేసుకోవచ్చని జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తమ ఓటు హక్కును పొందడానికి ముందుకు రావాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.



## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య నవంబర్ (10 )హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని పున్నేలు గ్రామంలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య పరిశీలించారు .పున్నేలులోని బతుకమ్మ సెంటర్ సమీపంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేస్తున్న ఎన్యుమరేటర్ ను సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో భాగంగా కుటుంబ వివరాలను ఎన్యుమరేటర్ నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో ఇళ్ల వద్ద ఎన్యుమరేటర్ వివరాలు నమోదు చేస్తుండగా కలెక్టర్ అక్కడే ఉండి పరిశీలించారు. సర్వేపత్రంలో అన్ని వివరాలు నమోదు చేయాలని ఎన్యుమరేటర్ కు కలెక్టర్ సూచించారు. సరైన వివరాలను ఎన్యుమరేటర్ కు తెలియజేయాలని ఆయా కుటుంబాలకు కలెక్టర్ తెలిపారు. సర్వే సందర్భంగా ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వేలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని, అంత సాఫీగానే నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆర్ఐ మల్లయ్య, సర్వే సూపర్వైజర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# కోట గుళ్ళు శిల్ప సంపద అద్భుతం



## జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మేరుగు విజయ్ కుమార్ యాదవ్ ఎన్నిక

రేగొండ, నవంబర్ 10(మేజర్ న్యూస్ సూర్య): జాతీయ బీసీ సంక్షేమ సంఘం భూపాలపల్లి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మండలంలోని దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన మేర్గు విజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సర్పంచిగానూ,బీసీల సమస్యలపై చురుకుగా పోరాడుతూ అనేక కార్యక్రమంలో పాలుపంచుకున్నందుకు గాను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు విజయకుమార్ ని ఎన్నిక చేసినట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవులు తెలిపారు. ఈ సందర్భంగా బుట్టి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల జనాభా 60 శాతం ఉన్నప్పటికీ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా బీసీలు చాలా వెనుకబడి ఉన్నారనీ,రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణనలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆయన సూచించారు. కుల గణనను వ్యతిరేకిస్తున్న రాజకీయ పార్టీలకు బీసీలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. మెరుగు విజయకుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించినందుకుగాను ఎల్లప్పుడూ బీసీ సామాజిక వర్గం శ్రేయస్సు కొరకు, వారి అభివృద్ధి కొరకు అహర్నిశలు పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. తన ఎన్నికకు సహకరించిన జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇంటింటి సర్వే పర్యవేక్షణలో ప్రభుత్వ అధికారులు



నర్సింహులపేట నవంబర్ పది సూర్య మేజర్ న్యూస్: ఇంటింటా సర్వే పర్యవేక్షణలో ప్రభుత్వ అధికారులు. ఆదివారం మండలంలోని నర్సింహులపేట, రామన్నగూడెం, ముంగిమడుగు గ్రామాలలో సర్వే చేస్తున్న ఎన్యూమ రేటర్ బ్లాకులలో పర్యవేక్షణ చేసిన సర్వే వివరములపై ఆరా తీయడం జరిగింది. ఎన్యూమరేటర్లకు సూచనలు జాగ్రత్తలు చేసి నిర్ణీతకాల పరిమితిలో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించగలరని సూచించారు. మరియు ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల ప్రకారం నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెన్ డే సందర్భంగా పోలింగ్ కేంద్రాలను విజిట్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, తొరీర్ ఆర్ డి ఓ గణేష్, తహసిల్దార్ చప్పిడి నాగరాజు, ఎంపీఓ యాకయ్య, నాయబ్ తాసిల్దార్ సంజీవ, గిర్దావర్ అఖిల్, గ్రామ పంచాయతీ కారోబార్ రమేష్ మరియు పంచాయతీ కార్యదర్శులు, బిఎల్ఓ లు పాల్గొన్నారు.



### సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రెటరీ గుండా శ్రీనివాస్

### కోట గుళ్ళు లో సింగరేణి పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక యాత్ర

గణపురం నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల శిల్ప సంపద ఎంతో అద్భుతమని సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ అన్నారు ఆదివారం సింగరేణి పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక యాత్ర కార్యక్రమంలో భాగంగా కోటగుళ్లను సందర్శించారు. మొదట విద్యార్థులకు ఆలయ విశిష్టతను





ఉపాధ్యాయ బృందం వివరించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుండా శ్రీనివాస్ మాట్లాడుతూ రామప్పను పోలిన విధంగా కోటగుళ్ల శిల్ప సంపద ఉందని ఇక్కడ ప్రాకార ఆలయాలు ఎంతో అద్భుతం అన్నారు. కాకతీయుల కట్టడాలపై అవగాహన కల్పించేందుకే విద్యార్థులకు సాంస్కృతిక యాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు ఈ కార్యక్రమంలో కే మారుతి పర్సనల్ మేనేజర్ సింగరేణి భూపాలపల్లి ఏరియా కె మారుతి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి భూపాలపల్లి సింగరేణి ఉపాధ్యాయ బృందం స్కౌట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొలిపాక సతీష్‌కు మంత్రి పరామర్శ



స్టేషన్ ఘనపూర్, నవంబర్ 10, మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ కు గత కొద్దిరోజుల క్రితం ఆక్సిడెంట్ కావడంతో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం సతీష్ ఇంటికి వెళ్లి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కొలిపాక సతీష్ సునీత దంపతులతో పాటు వారి కుమారుడు ఈశ్వర్ ప్రసాద్ మంత్రిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ చైర్మెన్ లింగమూర్తి. ఎసీసీ నాయకులు అశోక్ రెడ్డి.జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ కోటి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## సెల్ పోన్ అందజేత



చిట్యాల, నవంబర్ 10 మేజర్ న్యూస్: మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన ఎలమద్రి హరికృష్ణ కు చెందిన సెల్ ఫోనును ఆదివారం స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ అందజేశారు. జూకల్ గ్రామానికి చెందిన హరికృష్ణ నెల క్రితం తన గ్రామం నుండి చల్లగరిగ కు బైక్ పై వెళ్తున్న క్రమంలో అతనికి చెందిన మొబైల్ ఫోన్ పడిపోయిందని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసు వారు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ని గుర్తించి హరికృష్ణ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ కానిస్టేబుల్ కోమల, కానిస్టేబుల్ లాల్ సింగ్ లు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన గండ్ర

### తూకంలో రైతులను మోసం చేస్తే సహించేది లేదు

శాయంపేట, నవంబర్ 10, ( సూర్య న్యూస్) : రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రైతును రాజులా చూడడమే ప్రభుత్వ సంకల్పమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని నేరేడుపల్లి, హుస్సేన్ పల్లి, శాయంపేట, పెద్ద కోడెపాక, మాందారి పేట గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందని, రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని విక్రయించాలని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ రకం వరి ధాన్యానికి రూ,, 2320 ఇస్తుందని, సాధారణ దొడ్డు వరి ధాన్యం రకానికి రూ,, 2300 చెల్లిస్తున్నట్లు తెలిపారు. సన్న రకం వరి ధాన్యానికి క్వింటాకు రూ,, 500 బోనస్ గా కూడా చెల్లిస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని తాలులేకుండా 17 లోపు తేమ శాతం ఉండేలా చూసుకోవాలని, నిర్వాహకులు ఎక్కువ తూకం వేస్తే ఉపేక్షించేది లేదని , మిల్లులలో కూడా ఎక్కువ తూకం వేసిన మిల్లులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రైతులకు అండగా నిలుస్తామని, సెంటర్ నడిపేవారు తమ వారైనా ఉపేక్షించకుండ చర్యలు తీసుకుంటామని, దోపిడి, అవినీతి జరిగితే క్షమించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కల్వల సత్యనారాయణ, పరకాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ బాసాని చంద్ర ప్రకాష్, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, బాసాని శాంతా రవి, నాయకులు చిందం రవి, బాసని మార్కండేయ, ప్రపంచ రెడ్డి, మారేపల్లి రాజు, జంగారెడ్డి, నాగరాజుతదితరులు పాల్గొన్నారు.



## పర్వతగిరి మండలంలోని పలు గ్రామాల్లో

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



పర్వతగిరి (నవంబర్ 10 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండలంలోని నారాయణపురం, పెద్దతండ, బూరుగుమళ్ళ, గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్. ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రైతులకు 500 రూపాయల బోనస్ కల్పించి రైతులను ఆదుకునే కాంగ్రెస్ ప్రభుత్వమని శ్రీనివాస్ నాయక్ అన్నారు. గత ప్రభుత్వంలో తాలు తరుగు తేమ పేరుతో రైతులను మోసం చేసిన గత ప్రభుత్వం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతులకు కాంటాలై దిగుమతి అయిన వెంటనే రెండు మూడు రోజుల్లో రైతుల ఖాతా లో డబ్బులు జమ అయితాయని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ ప్రాంత రైతులు ప్రైవేటు దళారుల చేతుల్లో మోసపోవద్దని శ్రీనివాస్ నాయక్ అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరిపడా గోనె సంచులు గాని,పాలిథిన్ కవర్లు గాని,రైతులకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు మోహన్ నాయక్, వీరన్న,రమేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు,కందికట్ల అశోక్,వినయ్,స్కైలాబ్, విడితోపాటు సొసైటీ పాలకమండలి సభ్యులు వైస్ చైర్మన్ సందెల నవీన్, లక్ష్మీనారాయణ, అశోక్ రెడ్డి, సిఓ సురేష్,సెంటర్ నిర్వహణ సిబ్బంది సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సీసీఐ,

## ప్రైవేటు పత్తి కొనుగోళ్ల నిరవధిక నిలిపివేత

స్టేషన్ ఘనపూర్, నవంబర్ 10,మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ కాటన్ అసోసియేషన్ వారు తేదీ11-11-2024, సోమవారం రోజు నుంచి సీసీఐ అలాగే ప్రైవేట్ పత్తి కొనుగోళ్లను నిరవధికంగా నిలిపి వేయుటకు నిర్ణయించడం జరిగిందని డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ ఆఫీసర్ నరేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన నోటీసును కాటన్ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్ యజమాను లకు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు.కావున రైతు సోదరులందరూ ఈ విషయాన్ని గమనించి తదుపరి సమాచారం తెలియజేసే వరకు పత్తిని జిన్నింగ్ మిల్లులకు, ప్రైవేటు లేదా సిసిఐ కొనుగోలు నిమిత్తం తీసుకురాకూడదని ఆయన తెలియజేశారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చెన్నారావుపేట నవంబర్ 10 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రంలో 2004-05 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు . చెన్నారావుపేట హైస్కూల్ లో పూర్వ విద్యార్థులు అలనాటి మధురస్మృతుల కోసం మళ్లీ ఒక రోజు అంటూ 20 వసంతాల అనంతరం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 20 ఏళ్ల కాలంలో వ్యక్తిగత జీవితంలో, సంఘజీవనంలో, సామాజిక సేవా రంగాలలో, ఆయా వృత్తి రంగాల్లో స్థిరపడిన ఆనాటి విద్యార్థులు ఒకటై తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉపాధ్యాయులుగా, అధ్యాపకులుగా ,సైనికులుగా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు, వివిధ రంగాలలో వృత్తి వ్యాపారులుగా నిలబడినవారు అనుభవాలు పంచుకున్నారు. ఆనాడు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులు గుండె లక్ష్మయ్య, కొండవీటి శౌరీ అసంతీన, బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ ,అనుముల జనార్ధన్, ఊడుగుల వెంకటేశ్వర్లులను పూలమాలలు, శాలువాలు, మెమోంటోలతో సత్కరించారు. పూర్వ విద్యార్థులు దాడి రాజు, అమ్మ రాజు, మేడి సతీష్, పెండ్యాల రాజేందర్, కొమ్మ కిరణ్, కరెడ్ల శివ, కల్లేపు సతీష్, కొరివి స్వేత, కేంచ వనజ, మంగమ్మ , సుమలత, ఊరుకొండ రాజకుమార్, ముదుదే రవికుమార్, సుధారాణి ,రాధిక, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పార్వతి సమేత

## మహాదేవ స్వామికి ప్రత్యేక పూజలు

### సీఐ సంతోష్ దంపతులను సన్మానించిన

### కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి

ఆత్మకూరు నవంబర్ 10,(సూర్య న్యూస్): శ్రీ పార్వతీ సమేత మహాదేవ స్వామి పంచకూట శివాలయంలో ఆదివారం ఆత్మకూరు సిఐ సంతోష్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో మూడు కోట్ల 50 లక్షలతో పున్న నిర్మాణం పూర్తి చేసుకొని అంగరంగ వైభవంగా పునర్ ప్రతిష్టాప మహోత్సవ వేడుకలు నిర్వహించుకున్న దక్షిణముఖ పంచలింగాల శివాలయంను ఆత్మకూరు సిఐ సంతోష్ కుమార్ దంపతులు, విరాళాలు ఇచ్చిన హైదరాబాద్ కు చెందిన ఊర్మిల రాఘవేంద్ర చారి దంపతులు పంచలింగాల శివాలయములో వేద పండితు లు రవీంద్ర శర్మ, శ్రవణ్ శర్మ మంత్రోచ్ఛరణలతో అభిషేకాలను నిర్వహించారు. అనంతరం ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్తమ సేవలు అందించిన ఆత్మకూరు సీఐ సంతోష్ కుమార్ ను, చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు రవీంద్ర శర్మ, ఆలయ కమిటీ బృందం రేవూరి తిరుపతిరెడ్డి, బూర కిషోర్ గౌడ్, భాష బోయిన సాగర్, సిరిపురం సంపత్, సిరిపురం తిరుపతి, ఉప్పుల సుదర్శన్, తోట రాణి, పాపని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్పించిన పోలీసులు



జఫర్ గడ్, నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రం నుండి హిమ్మత్ నగర్ సూరారం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి స్థానిక పెద్ద చెరువు వద్ద పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రోడ్డు పక్కన పెద్ద పెద్ద చెట్లతో ఆయా గ్రామ ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులకు, ప్రమాదాలకు గురి అవుతుండడంతో వర్ధన్నపేట సిఐ శ్రీనివాసరావు , జఫర్గడ్ ఎస్సై రామ్ చరణ్ దృష్టికి రావడంతో జెసిబి సహాయంతొ రోడ్డు పక్కన గల ముండ్ల చెట్లను తొలగించి, రోడ్డుపై గుంతలు మొరంతో పూడ్పించి వాహనదారులు, పాదచారులు రాకపోక లు అంతరాయం కలగకుండా సరైన చర్యలు తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో హిమ్మత్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ అశోక్ ఇతరులు పాల్గొన్నారు.

## కుటుంబ ఆర్థిక సర్వేను పరిశీలించిన అధికారులు



చిట్యాల, నవంబర్ 10 మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో నిర్వహిస్తున్న కుటుంబ ఆర్థిక సర్వేని ఆదివారం ఎంపీడీవో జయశ్రీ,తహశీల్దార్ నల్లబెల్లి హేమ లు వేర్వేరుగా పరిశీలించారు. మండలంలోని దూత్ పల్లి, కొత్తపేట, గోపాల్ పూర్ గ్రామాలలో ఇంటింటికి జరుగుతున్న సర్వే ను అధికారులు వెళ్లి పరిశీలించి ఎన్నుమారేటర్ల పని తీరును అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ సీజన్ పనుల వలన ఇంటి యజమానులు లేకుంటే మళ్ళీ ఇంటికి వెళ్లి సర్వే చేయాలని సూచించారు. ఎనుమారెటర్ చేస్తున్న సర్వే ను కుటుంబ వివరాలను నమోదు చేసిన తీరు ను పరిశీలించి తగిన సూచనలు చేశారు.

## వయోవృద్ధుల సంఘం ఆధ్వర్యంలో

# కంటి వైద్య శిబిరం



చెన్నారావుపేట నవంబర్ 10 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట గ్రామంలో శరత్ మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని సుమారు వందమంది మహిళలు, వృద్ధులకు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించారు. వృద్ధులకు కంటి శుక్లాల పరీక్షలు చేసి ఆపరేషన్లు అవసరం ఉన్నవారిని గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్. కంది గోపాల్ రెడ్డి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్యతో పాటు వరంగంటి మల్లయ్య, కంది నారాయణరెడ్డి, గట్ల కృష్ణయ్య, నర్సింహా చారి, వరంగంటి కుమారస్వామి, అడుప సత్తయ్య, సిద్ధ కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాకు నేడు కేంద్ర హోం వ్యవహారాల శాఖ

## సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ రాక

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 10 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో కన్నాయిగూడెం మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమము పై కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని నేడు ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి వెంకటాపూర్ మండలంలోని నందిపహాడ్ గ్రామమును సందర్శించి తదనంతరం ములుగు చేరుకొని, భూపాలపల్లి జిల్లాకు బయలుదేరుతారని ఆయన తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్వహించనున్న సమీక్ష సమావేశంనకు ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులందరూ సంబంధిత సమాచారంతో పాటు తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.

## నస్తురుపల్లి యాదవ

## సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



కాటారం, నవంబర్ 10 , మేజర్ సూర్య న్యూస్: మండల పరిధిలోని నస్తూరుపల్లి గ్రామంలో అఖిలభారత యాదవ సంఘం కమిటీ ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా లెంకల రాకేష్ యాదవ్, గౌరవ అధ్యక్షులుగా దేనవేని శ్రీను యాదవ్, ఉపాధ్యక్షులుగా దేనవేని రాజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా లేంకల సంపత్ యాదవ్, కోశాధికారిగా లేంకల మహేష్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాటారం డివిజన్ యాదవ సంఘం హడక్ కమిటీ సభ్యులు గడ్డం చంద్ర యాదవ్, ఐలయ్య యాదవ్, గడవేని దేవేందర్ యాదవ్, తొట్ల శ్రీశైలం యాదవ్, ఆత్మకూరి కుమారి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడు తూ మండలంలో యాదవ కులస్తుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు . గ్రామాలలో కులపరంగా ప్రభుత్వం వచ్చి పథకాలను పూర్తిస్థాయిలో అందే విధంగా చూస్తామని, గ్రామాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా యాదవ కులస్తులు ఏకతాటిపై ఉండాలని కోరారు. బలంగా ఉన్న గ్రామాలలో యాదవ సంఘం తరపున కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# సన్న రకం వరి ధాన్యం పండించిన రైతులకు బోనస్

## ధాన్యం కొనుగోలు విషయంలో అవకతవకలు ఉంటే సహించేది లేదు కలెక్టర్ పి ప్రావీణ్య



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య నవంబర్ (10 )హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోరాంనగర్ గ్రామంలో సన్న రకం ధాన్యం కొనుగోలు అనంతరం ఆన్లైన్ అయిన వెంటనే రైతుల ఖాతాకు ధాన్యం డబ్బులతో పాటు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులు కూడా జమ అవుతాయని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు రాంనగర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ ధాన్యం కేంద్రం వద్ద తూకానికి వచ్చిన ధాన్యపు రాశులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఏ రకం ధాన్యం వస్తుందని, కొనుగోలు చేస్తున్న ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ ఎలా చేస్తున్నారని, ఇప్పటివరకు ఎన్ని నమోదు చేశారని, గన్ని సంచులు సరిపోను ఉన్నాయా అని, ఎంతమంది రైతులు ధాన్యం అమ్మినారు, ఏ మిల్లుకు ధాన్యాన్ని తరలిస్తున్నారనే వివరాలను అధికారులను, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు ధాన్యం తీసుకువచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు.జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ రైతులు తీసుకువచ్చిన ధాన్యంలో తేమ శాతం పూర్తయిన వెంటనే కాంటాలను పెట్టాలని అన్నారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ డబ్బుల విషయంలో రైతులు ఎలాంటి సందేహాలు పెట్టుకోవద్దన్నారు. సన్నరకం ధాన్యానికి బోనస్ డబ్బులు కూడా జమవుతాయని రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ధాన్యం కొనుగోలుకు త్వరగా కాంటాలు పెట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి నీరజ, తహసిల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఇతర అధికారులతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.





## ఔదార్యం చాటుకున్న తోటి స్నేహితులు ఆర్థిక సహాయం అందజేత



శాయంపేట,నవంబర్ 10,( సూర్య న్యూస్ ) : మండలంలోని పెద్ద కొడెపాక గ్రామానికి చెందిన ఫైండ్ల చంద్రకళ భర్త శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న చంద్రకళతో పాటు 2005 – 06 సంవత్సరంలో పదవ తరగతి చదివిన తోటి విద్యార్థిని విద్యార్థులు సోమవారం చంద్రకళ అత్త గారి గ్రామమైన మల్యాల కు వెళ్లి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్నేహితురాలికి మనో ధైర్యం కల్పించి తమ ప్రగాఢ సానుభూతిని అందజేశారు. స్నేహితురాలి కుటుంబానికి రూ,, 30 వేల ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు దాసి శ్రావణ్ కుమార్, రంగు రాజేష్, కోగిల సుమన్, పెద్ద సుమన్, ఫైండ్ల భానుచందర్, పృధ్వీరాజ్, కరుణాకర్, కొండ పావని, నాగమణి, స్పందన, సౌజన్య, మమత, స్రవంతి, నవత,దేవేంద్ర, శ్రీ వాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళికల రూపకల్పనకే సర్వే నిర్వహణ

## కలెక్టర్ రాహుల్ శర్మ రేగొండ మండలంలో సర్వే పరిశీలన

రేగొండ నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య:ప్రగతి ప్రణాళికల రూపకల్పనల కోసమే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర సర్వే ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆదివారం రేగొండ మండలం, తిరుమలగిరి గ్రామంలో కూర్మాచలం వెంకటేశ్వర్లు కుటుంబ సమాచార సేకరణ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుమలగిరి గ్రామంలో మొత్తం 1185 గృహాలున్నాయని, 7 ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి 7 మంది సర్వే సిబ్బందిని, 7 మంది సూపర్ వైజర్ల ను నియమించినట్లు తెలిపారు. సర్వేలో ఎన్యూమరేటర్లు సేకరించిన డేటాను ఎంట్రీ చేసేందుకు 65 మంది డేటా ఎంట్రీ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. సర్వే మెటీరియల్ పటిష్ఠ





భద్రతకై ట్రంక్ పెట్టెల్లో భద్రపరచాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ నమోదు చాలా సీక్రెట్ గా జరగాలని, నమోదు చేసే సమయంలో ఇతరులను అనుమతించొద్దని పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. సర్వే టైం బాండ్ ప్రోగ్రామని వేగం పెంచాలని స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. సర్వే సమగ్రాభివృద్ధికి తొలి మెట్టని, దీని ద్వారా ఆరులైన ప్రజలకు ఏది అవసరమో, ఎలా అమలు చేయాలనే అంశాలపై ప్రణాళికలు రూపకల్పన జరుగుతుందని అన్నారు. ప్రణాళికలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని ప్రజలు సర్వే సిబ్బందికి కుటుంబ సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనివాసరావు, తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, సూపర్ వైజర్ రజాక్, ఎన్యూమరేటర్ శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను ఆదాని అంబానీలకు దోచిపెడుతున్న నరేంద్ర మోడీ




## సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి రానున్న రోజులలో ఎర్ర జెండాదే రాజ్యం

జఫర్ గడ్, నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: పెట్టుబడుదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా అమలుచేసి, దేశ సంపదను ఆదాని అంబానీలకు దోచిపెడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ 8వ మండల మహాసభ కాట సుధాకర్, గుండబోయిన రాజు అధ్యక్షులు మహా సభ జరిగింది. గాంధీ సెంటర్ నుండి మహాసభ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎర్రజెండాను జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా కనకా రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ, దేశ భవిష్యత్తు కమ్యూనిస్టులకే అన్నారు. పెట్టుబడిదారుల విధానం పతనం ఖాయమన్నారు. మోడీ నిరుద్యోగులకు ఇస్తామన్న రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ పోయా అని ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెద్దలకు అన్ని ఫీలమైన నిర్ణయాలు చేస్తూ, పేద ప్రజలను విమర్శిస్తున్నాయని విమర్శించారు. దేశంలో మతోన్మాద , శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండడం వలన మైనార్టీ మతాలపై రోజుకు రోజు దాడులు పెరుగుతున్నాయి విమర్శించారు. రాష్ట్రంలోకి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీ కూడా అమలు చేయడంలో ఆలసత్యం ప్రదర్శిస్తుందన్నారు. నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 ఇస్తాను, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని, చెప్పి అధికారంలో కి సంవత్సరమైనా హామీలు సక్రమంగా చేయలేదని తెలియజేశారు. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాటలకి పరిమితమైందని అన్నారు. దేశంలో మోడీ నల్లధనాన్ని వెతికి తీస్తానని , ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఖాతాలో వేస్తానని చెప్పి, అధికారాల్లోకి వచ్చాక నల్లధనం వెతికితీయపోగా దేశ సంపదలను దోచుకున్న బడ పెట్టుబడుదారులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. మూడోసారి జరిగిన ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి రామ్ మందిరం అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేద్దామనుకుంటా అక్కడ ప్రజలు కొట్టారని గుర్తు చేశారు. అసలు రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు కారు గ్యారెంటీలు అమలు చేస్తామని వాగ్దానం చేసి, ఏ ఒక్కటి అమలు చేయక , ప్రజాక్షేత్రంలో విఫలమైందన్నారు. బిజెపి ప్రభుత్వం కులం పేరు మతం పేరు మీద ప్రజల ఐక్యతను భంగం కలిగిస్తుందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం దేశ సంపదలు కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపరం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో వెళ్లదీస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసిందని చెప్తున్న సీఎం రేవంత్ రెడ్డి హామీలు ఇచ్చినప్పుడు ఆ విషయం తెలియదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు చందు నాయక్, అహల్య, షబానా, మండల కమిటీ సభ్యులు కాట సుధా కర్, నల్ల తీగల శ్రీనివాస్, యాతం సమ్మయ్య, ఎస్కే ఇక్బాల్, వడ్లకొండ సుధాకర్, రాజు , నక్క యాకయ్య, నర్సింగ్ రాజు, రాపర్తి రజిత, సీనియర్ నాయకులు ఉప్పునూతల మల్లయ్య, సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు పరామర్శ



పర్వతగిరి (నవంబర్ 10) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన వర్ధినిని వెంకటేశ్వరరావు ఆకాల మరణం చెందగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. పరామర్శించారు.వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీకి క్రియాశీల కార్యకర్తగా పని చేశారు అని శ్రీనివాస్ నాయక్ అన్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ రావు, సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, సునీల్ రావు, కంటెం సుధాకర్,సురేందర్రావు, బొట్ల వెంకటేశ్వర్లు, బోట్ల కనకరాజు,మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిట్యాల, నవంబర్ 10, మేజర్ న్యూస్: మండలంలోని చల్లగరిగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000- 01 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠా లు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు మేళ, తాళాలు సాంప్రదాయ పద్ధతిలో ఉపాధ్యాయులకు పుష్ప గుచ్చాలు అందజేస్తూ ఘన సన్మానం చేశారు. స్నేహితులందరు, కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఉపాధ్యాయులు రామ్ బ్రహ్మాచారి, కృష్ణమూర్తి, సాంబయ్య, అక్బర్ పాషా, రఫీ, లక్ష్మీ నర్స య్య పూర్వ విద్యార్థులు కనుకుల ప్రభాకర్, దూడపాక రాజు, ఏరుకొండ తిరుపతి, సామల వెంకటరాజం, తోట సురేష్, శ్రీనాథ్, రంజిత్ రెడ్డి, స్రవంతి, స్వప్న, రాజమణి, ధనలక్ష్మి మమత తదితరులు పాల్గొన్నారు.



## మినీ బ్రిడ్జి నిర్మించాలని ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకుల వినతి

స్టేషన్ ఘనపూర్, నవంబర్ 10,మేజర్ న్యూస్ (సూర్య):మినీ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హన్మకొండలోని ఆయన స్వగృహంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాటికొండ వాగు నుండి పెద్ద ఎత్తున వరద నీరు రావడం ద్వారా చాగల్లు,కొత్తపల్లి,పల్లగుట్ట గ్రామాలకు సంబంధించిన రైతుల పశువులు, వాగు దాటడానికి చాలా ఇబ్బంది పడుతున్నాయని పేర్కొన్నారు.ఈ వాగు ప్రవాహం వలన పెద్ద ఎత్తున పంటలు కూడా నష్టపోవడంతోబుపాటు పశువులు కూడా మృతి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కావున ఈ వాగుపైన ఒక మినీ బ్రిడ్జిని మంజూరు చేయించినిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేను కొరడం జరిగిందన్నారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి బ్రిడ్జి నిర్మాణా నికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని నాయకులు, రైతులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ₹పోగుల సారంగపాణి ,జవహర్ రెడ్డి,మాజీ మార్కెట్ డైరెక్టర్ మాదిరెడ్డి రాఘవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు చేపూరి కుమార్,మండల యూత్ అధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్ ,రాజిరెడ్డి,ధర్మారెడ్డి,ప్రభాకర్, రాజేష్,అనిల్,సమ్మయ్య, రైతులు పాల్గొన్నారు.

## ఊషూ పోటీల్లో ప్రతిభ చాటిన జిల్లా వాసులు




భూపాలపల్లి రూరల్ నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : ఈనెల 9, 10 తేదీలలో హైదరాబాద్ హస్తినాపురంలోని భావ్యశ్రీ స్కూల్లో నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ ఊషూ పోటీలలో భూపాలపల్లికి చెందిన విద్యార్థులు విజేతెలుగా నిలిచారు. అమెచ్యూర్ ఊషు అసోసియేషన్ ఆఫ్ భూపాలపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ వేణుగోపాల్ యాదవ్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.జిల్లా ఊషూ కోచ్ జాలిగం రాజు , టీం మేనేజర్ పరమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఈ యొక్క పోటీలలో పాల్గొని పతకాలు సాధించారు. జిల్లా కు చెందిన విద్యార్థులు రాష్ట్ర రాజధానిలో ఉషూ పోటీల్లో ప్రతిభ చాటి బహుమతులు గెలుపొందినందున జిల్లా వాసులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## చెల్పూర్ లో ఓటరు నమోదు, సవరణ, తొలగింపు కార్యక్రమం



గణపురం (రూరల్) నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ లో ఓటరు నమోదు, సవరణ, తొలగింపు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచనతో జిల్లా కలెక్టర్, ఆదేశా లతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తహసిల్దార్ మధుర కవి సత్యనారాయణ స్వామి తెలిపారు. 18 సం.లు నిండిన యువతి యువకులను గుర్తించి ఫారం-06ద్వారా తప్పనిసరిగా ఓటరు నమోదు చేయవలసిందిగా, తప్పులు ఉన్నట్లయితే ఫామ్-08 ద్వారా మరణించిన వారిని, డబుల్ ఓటర్లను గుర్తించి ఫారం-07 ద్వారా తొలగించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యం. డి. రహమత్ పాషా బి ఎల్ ఓ వేణు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి

# వెంటనే మిల్లులకు తరలించాలి

**కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతుల నుండి ఆధార్, బ్యాంకు ఖాతా నెంబర్, టోకెన్ నెంబర్ లను సెంటర్ నిర్వాహకులు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

రఘునాధపల్లి నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కోమల్ల గ్రామంలో ఐ.కె.పి. ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంను, గ్రామంలో చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును ఆదివారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష పరిశీలించారు.ముందుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రికార్డ్ లను పరిశీలించారు. రైతులు సమర్పించిన పత్రాలను పరిశీలిస్తూ కేంద్రానికి ధాన్యం తీసుకు వచ్చిన ప్రతి రైతు వద్ద ముందుగానే కావాల్సిన పత్రాలు తీసుకోవాలని, తేమ శాతం వచ్చే వరకు రైతు ధాన్యం పరిశీలిస్తూ రైతు ఎదురుగానే తేమ శాతం నమోదు చేయాలన్నారు.తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి అదే రోజు రవాణాకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఏ రోజు వచ్చిన ధాన్యాన్ని అదే రోజు కొనుగోళ్ళు చేసి రైతులకు ఇబ్బంది రాకుండా చూడాలన్నారు అనంతరం రైతులకు ఏర్పాటు చేస్తున్న త్రాగునీరు, టెంట్ తదితర సౌకర్యాలను అడిగి



తెలుసుకున్నారు.అనంతరం అదే గ్రామంలోని జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును పరిశీలించారు. ఫారం పూర్తి చేయడం పై సూపరవైజర్ లు పూర్తి అవగాహన కల్పించినట్లు ఎన్యుమరేటర్స్ తెలిపారు.కలెక్టర్ వెంట స్పెషల్



ఆఫీసర్ వెంకట రమణ, తహసీల్దార్ మోసిన్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఒ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను తనిఖీ చేసిన కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్10,మేజర్ న్యూస్ (సూర్య): స్పెషల్ సమ్మరీ రివిజన్ -25, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా, చేపట్టిన సర్వేలను జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహబూబాబాద్ పట్టణంలోని కంకర బోర్డ్ లో ఎస్ఎస్ ఆర్, సమగ్ర కుటుంబ సర్వే లను తనిఖీ కలెక్టర్ తనిఖీ చేశారు.







## నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు

### -జిల్లా కలెక్టర్ అండ్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10,మేజర్ న్యూస్ (సూర్య): సమగ్ర కుటుంబ సర్వే నేపథ్యంలో తేది.11.11.2024 సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే - సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి ని రద్దు చేయడం జరిగిందనీ అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ప్రజలు సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందనీ, ప్రజలు దీనిని గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆయన ఒక ప్రకటన లో తెలిపారు.

## ఉపాధ్యాయునిగా నియామకమైన స్నేహితునికి ఘన సన్మానం



నెల్లికుదురు నవంబర్ 10 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నైనాల గ్రామానికి చెందిన బొడ్డు రవికుమార్ఇటీవలె ఉపాధ్యాయులపదవులలో బొడ్డు రవికుమార్ నియమితులు కావడంతో ఆదివారం నైనాలగ్రామంలోని హై స్కూల్లో చిన్ననాటి మిత్రులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తన కృషికిసరైన ఫలితం దక్కిందనిఅన్నారు.శ్రద్ధ పట్టుదలఉంటేఎన్నటికైనా అనుకున్నసాధించవచ్చని అన్నారు.ఈకార్యక్రమంలో రామరాజు సమ్మయ్య,పెరుమాండ్ల బద్రీనాథ్, బోడ్డు అశోక్,చిర్ర భరత్,పెరుమాండ్ల ఉపేందర్,బత్తినిమహేశ్వరి, ఆకులయాకన్న,శివంగుల వెంకన్న,యాసంసురేష్,ఆకుల కొమురెల్లి,ఆకుల కుమార్ నారబోయిన గుట్టయ్య,పెరుమాండ్ల అజయ్,పెరుమాండ్ల యాకన్నా,నారాబోయిన వెంకన్న వారితోపాటు తోట సునీల్,తోట రమేష్,ఆవుల సాయిమల్లు,ఆకులసింహాద్రి,సింగరంనాగేంద్రప్రసాద్ తదితరులుఘనంగా సన్మానించారు.

## పత్తి కొనుగోళ్లు నిరవధిక బంద్

### మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

కేసముద్రం,నవంబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య): సీసీఐ ఎల్ 1,ఎల్ 2,ఎల్ 3 పేరుతో మిల్లులను,కఠిన నిబంధనల పేరుతో రైతులను పత్తి కొనుగోలులో ఇబ్బందులకు గురి చేస్తున్నందున నవంబర్ 11వ తేదీ నుండి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో సీసీఐ, ప్రైవేటు పత్తి కొనుగోళ్లను నిరవధికంగా నిలిపివేస్తున్నట్లు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతు సోదరులు విషయాన్ని గమనించి తమ పత్తి పంటను మార్కెట్ యార్డుకు,పత్తి మిల్లుల వద్దకు విక్రయానికి తీసుకురావద్దని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తెలిపారు.

## ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామ్మూర్తి నాయక్



మరిపెడ,నవంబర్ 10,మేజర్ న్యూస్(సూర్య):లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామానికి చెందిన భూక్య రామ్మూర్తి నాయక్ నియామకమయ్యారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ని (ఎల్ హెచ్ పి ఎస్) జిల్లా కార్యాలయంలో జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరినాయక్ చేతులమీదుగా నియమక పత్రాన్ని అందుకున్నారు.గత 20 సంవత్సరాలుగా ఎల్ హెచ్ పి ఎస్ సంఘంలో క్రియాశీలకంగా పని చేస్తూ, లంబాడి జాతి అస్తిత్వం కోసం,జాతి హక్కుల కోసం, జాతి అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్న రామ్మూర్తి నాయక్ ను గుర్తించి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించారు. ఈ సందర్భంగా భూక్య రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బెల్లయ్య నాయక్ కి, రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్ కి,గుగులోత్ హరి నాయక్ కి,బోడ లక్ష్మణ్ నాయక్ కి,గుగులోత్ వెంకట్ నాయక్ కి,ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ కి కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో బంజారా భాషను (గోర్ బోలి) రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చే విధంగా గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాడతానని,లంబాడ జాతి అభివృద్ధి కొరకు,ఎల్ హెచ్ పి ఎస్ సంఘాన్ని గ్రామ స్థాయి వరకు పటిష్టపరిచేందుకు,నిర్మాణం చేసేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని భూక్య రామ్మూర్తి నాయక్ తెలిపారు

## ఘనంగా దైవ కృప అనాధ ఆశ్రమంలో పి. ధర్మేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు



### ప్రతి ఒక్కరూ జన్మదిన వేడుకలు అనాధ పిల్లల సమక్షంలో జరుపుకోవాలి

### జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్

### దైవ కృప అనాధ ఆశ్రమంలో పిల్లలకు అరటి పండ్లు, బిస్కెట్స్,స్నాక్స్ పంపిణీ

మహబూబాబాద్,నవంబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ పట్టణంలోని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పి ధర్మేశ్వరరావు బర్త్డే వేడుకలు ఆదివారం ఘనంగా దైవ కృప అనాధ ఆశ్రమంలో పిల్లల సమక్షంలో జరుపుకోవడం జరిగింది, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో కేక్ కట్ చేసి అనంతరం పిల్లలకు అరటి పండ్లు, బిస్కెట్స్, స్నాక్స్, ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పుట్టినరోజు వేడుకలు అనాధ పిల్లల సమక్షంలో జరుపుకోవడం ఎంతో ఆనందం ఇస్తుందని అన్నారు, పుట్టినరోజు వేడుకలు సందర్భంగాహాపిల్లలకు అనాధలకు వారికి ఆర్థిక సహాయం చేయడము అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం వారి చదువుకు అవసరం ఉన్నంత అందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని ఉన్నారు ఈ కార్యక్రమంలో, జిల్లా జనరల్ సెక్రటరీ మురళి, కమిటీ సభ్యులు శ్రీరామ్ ప్రసాద్, బండమీది సంపత్, రాజశేఖర్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్,హకేసముద్రం మండలం నవీను, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ వాణి,స్నేహలత, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా నీలిమ, చంద్ర ప్రకాష్, మనీ ప్రకాష్, శశిధర్,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,



## మాదిగలు అంతిమ పోరాటంలో సత్తా చాటాలి



### - మహాజన సోషలిస్ట్ పార్టీ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ

### - దంతాలపల్లి మండల నూతన కార్యవర్గం ఎన్నిక



దంతాలపల్లి నవంబర్10(సూర్య మేజర్ న్యూస్) మండలం నూతన కార్యవర్గాన్ని దంతాలపల్లి బాలాజీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేయడం జరిగింది ఈకార్యక్రమం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్ మాదిగ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ నాయకులు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ చివరి దశకు చేరుకుందని కృష్ణ మాది నాయకత్వంలో ఉద్యమాన్ని ఉధృతం చేయాలని అన్నారు మాదిగల కు అంతిమ పోరాటమే అని అన్నారు డిసెంబర్ 21న జరిగే హలో మాదిగ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి మాదిగల సత్తా చాటాలని పిలుపునిచ్చారు దంతాలపల్లి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షుడిగా సోమరపు లింగయ్య అధికార ప్రతినిధిగా మిడతపల్లి సురేందర్ ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి మధు ఉపాధ్యక్షులుగా మల్లెపాక మధు, కార్యదర్శిగా కొత్తపల్లి వెంకన్న, కోశాధికారి గూడెల్లి ఉప్పలయ్య. కార్యవర్గ సభ్యులు పంతం ఉపేందర్ యాసాని నరేష్

# నిధులు లేక కుంటుపడిన మానుకోట మున్సిపాలిటీ అభివృద్ధి పనులు







## ప్రధాన కారణం కెసిఆర్ 50 కోట్ల బోగస్ జీవోల వల్లనే సిపిఐ ఆధ్వర్యంలో 21 ,9 వార్డుల్లో రోడ్లపై నిరసన ఆందోళనలు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసి అభివృద్ధికి సహకరించాలి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి

మహబూబాబాద్ టౌన్,నవంబర్ 10, మేజర్ న్యూస్(సూర్య):భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు మరియు 9 తొమ్మిదో వార్డు విలీన గ్రామం శనగపురంలో సిపిఐ నాడు కెసిఆర్ వార్డుకు ఇస్తానన్న 50 లక్షల టెండర్ లైన రోడ్లపై నిరసన ఆందోళన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ మానుకోట అభివృద్ధి కొంటూ పడడానికి ప్రధాన కారణం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నాటి మాజీముఖ్యమంత్రి కేసీఆర్ నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ లే కారణమని అన్నారు నాడు 50 కోట్లు విడుదల చేస్తామని బోగస్ జీవోలు ఇచ్చి మానుకోట అభివృద్ధి కుంటుపడేలా చేసిన వారు కేసీఆర్ కేటీఆర్ లే అన్నారు నాడు పదేండ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మానుకోట అభివృద్ధికి ఒక్క పైసా కూడా రాలేదని అన్నారు 36 వార్డులు మరియు విలీన గ్రామాలు అంతర్గత రోడ్లు అంతర్గత సీసీ డ్రైనేజీలు లేక ఎక్కడి గొంగడి అక్కడే వేసి ఉన్నదని అన్నారు సీసీ రోడ్లు సిసి డ్రైనేజీలు మరియు ఇతర అభివృద్ధి లేక ప్రజలు టిఆర్ఎస్ పాలనను అంతమొందించారన్నారు నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మానుకోట జిల్లాకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ దేశపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వెలుగు శ్రావణ్ మేక వీరన్న కేదాసు రమేష్ మాలోతు రవీందర్ చిధిరాల జ్ఞానేశ్వర్ మంద శంకర్ తండా శ్రీనాథ్ ఆలేటి మహేష్ వీరేందర్ నక్క నాగార్జున బీదర్ రవీంద్రయ్య, రామ్ చంద్రుతదితరులు పాల్గొన్నారు

# కేసముద్రం మండల ముస్లిం కమ్యూనిటీ హాల్ (షాదీఖానా) నిర్మాణ కమిటీ ఎన్నిక



కేసముద్రం, నవంబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం లోని వివిధ గ్రామాల ముస్లింల మండల సమావేశం ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కేసముద్రం మండల ముస్లిం కమ్యూనిటీ హాల్ (షాదీఖానా) నిర్మాణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీకి అధ్యక్షులుగా కేసముద్రం స్టేషన్ కు చెందిన షేక్ మహమ్మద్ అలీ, ఉపాధ్యక్షులుగా కల్వల గ్రామానికి చెందిన యాకుబ్ పాషా, అర్పనపల్లి గ్రామానికి చెందిన షేక్ జాని టి.వి., ప్రధాన కార్యదర్శిగా పెనుగొండ గ్రామానికి చెందిన డా. షేక్ జావెద్, కార్యదర్శిగా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ అల్లావుద్దీన్, సహాయ కార్యదర్శిగా ఇంటికన్నె గ్రామానికి చెందిన డా. మహమ్మద్ తాజుద్దీన్, కోశాధికారిగా కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన షేక్ అక్బర్, గౌరవ సలహాదారులుగా మహమ్మద్ జలాల్ షరీఫ్ కేసముద్రం స్టేషన్, మహమ్మద్ అమీరుద్దీన్ ఉప్పరపల్లి, షేక్ ఖాదర్ అర్పనపల్లి లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా కేసముద్రం స్టేషన్ కు చెందిన మహమ్మద్ రజాక్, షేక్ మహబూబ్, కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన షేక్ యాకుబ్ పాష, షేక్ సర్వర్, షేక్ నాగుల్, పెనుగొండ గ్రామానికి చెందిన సయ్యద్ ఖాదర్ బాబా, అర్పనపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ మదార్, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ సలీం, ఇంటికన్నె గ్రామానికి చెందిన మహమ్మద్ అలీమ్, రంగాపురం గ్రామానికి చెందిన మహమ్మద్ అంకూస్, షేక్ అహ్మద్, కల్వల గ్రామానికి చెందిన మహమ్మద్ నాగుర్ మీరా, మహమూద్ పట్నం గ్రామానికి చెందిన డా. షేక్ బాషుమియా, కోరుకొండపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రహీం పాష, మహ్మద్ సైదులు లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మహ్మద్ హఫీజ్, షేక్ సర్వర్, షేక్ నయీం, మహ్మద్ గఫార్, షేక్ మైబు సుభాని, షేక్ జావిద్, మహ్మద్ మౌలానా,మహ్మద్ యాకుబ్ పాష,మహ్మద్ యాకుబ్ పాష,షేక్ నజీర్, మహ్మద్ అంకూస్, మహ్మద్ రహీంపాష, షేక్ ఇమాం,మహ్మద్ ఖాజా మొహినుద్దీన్, మహ్మద్ రహీం, మహ్మద్ ఖాజపాష, మజుహర్ పాష పాల్గొన్నారు. సమావేశం అనంతరం అధ్యక్షునిగా ఎన్నికైన షేక్ మొహమ్మద్ అలీ కి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుడికి గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ పరామర్శ



కేసముద్రం,నవంబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామ నివాసి, తెలంగాణ ఉద్యమ ఉద్యమ నేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ కు ఇటీవల శస్త్ర చికిత్స జరగగా విషయం తెలిసుకున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శ్రీనివాస్ నాయక్ ఇంటికి వెళ్లి పరమార్శించి,ఆరోగ్య పరిస్థితితులను అడిగి తెలుసుకుని ఆయనకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట ఎస్ జి ఎఫ్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్, గాజుల రవి,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన తెతెదేపా నాయకులు



కేసముద్రం,నవంబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నన్నూరి నర్సిరెడ్డి ని తెలంగాణ తెలుగుదేశం పార్టీ నుండి టీటీడీ సభ్యులుగా నియమించిన సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ ఆడహక్ కమిటీ సభ్యులు,మాజీ రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు ఏషబోయిన ఎల్లయ్య ఆయనను ఆదివారం కలిసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల నవంబర్ 10 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిల్లా యాకూబ్ రెడ్డి - లక్ష్మీ దంపతుల కుమార్తె వివాహం ఆదివారం హైదరాబాద్ పెద్ద అంబర్ పేట తారా కన్వెన్షన్ హాల్ లో నిర్వహించగా వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. వివాహానికి హాజరైన వారిలో మాజీ ఎంపీటీసి మహ్మద్ జాకీర్ హుస్సేన్ బిల్లా రామిరెడ్డి ఓడపెల్లి పూర్ణచందర్ మురళి పులిపంపుల సురేష్ తుడిమిల్ల మహేంద్ర చారి నారెడ్డి నరసింహారెడ్డి మరాటి స్వామి శ్రీనివాస్ రెడ్డి రత్నాకర్ రెడ్డి ఎల్లబోయిన గిరి యాదవ్ మోలుగూరి సోమనర్సయ్య రాఘవులు మల్లేష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ కులాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి



తొర్రూర్ నవంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య )మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలో విశ్వబ్రహ్మణ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు దేవరకొండ శ్రీనివాస్, తంగళ్ళపల్లి సోమసత్తయ్య చారి, ముత్తోజు వినయ్ కుమార్, చేన్నోజు విజయకుమార్ లు సంయుక్తంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టుతున్న కులగణన సర్వేను స్వాగతిస్తున్నామని తెలుపుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కులగణన ఫామ్ లో విశ్వబ్రాహ్మణ కులానికి సంబంధించిన పదాన్ని ఫామ్ లో చేర్చకపోవడం బాధాకరమని పేర్కొంటూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ కులానికి సంబంధించిన పదాన్ని ఫామ్ లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ళపల్లి పూర్ణ చారి,గజ్జే ల ఉపేంద్ర చారి,కల్లూరి నాగేంద్ర చారి,సల్ఫోజు దేవేంద్ర చారి,కల్లూరి కుషాలు, , రాగి శ్రీనివాసచారి, పూసల భాస్కరాచారి, పోలోజు రామేశ్వరాచారి, దురుసోజు ఆంజనేయ చారి,రామగిరి విక్రమ్ శర్మ, కాసోజ్ శ్రీనివాసచారి, పెండొట కిషన్ రావు,దేవరకొండ విష్ణువర్ధనా చారి, తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి కృషిచేస్తాం

**ఘనంగా 70 ఏళ్ళ వేడుక సన్నాహక సమావేశం**

**ముక్త కంఠంతో ప్రకటించిన పూర్వ విద్యార్థులు**



వరంగల్ ప్రతినిధి నవంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య) దశబ్ద కాలం చరిత్ర కలిగిన వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను పూర్వ వైభవం తీసుకురావడానికి పూర్వ విద్యార్థులు ముక్తకంఠంతో అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రచార కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్ అధ్యక్షతన కళాశాల 70ఏళ్ళ వేడుక సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదువుకున్న కళాశాలలో మౌళిక సదుపాయాలు మెరుగుపరచడానికి, కళాశాలలో చదివే పేద విద్యార్థులను అన్నిరంగాల్లో ప్రోత్సహించడానికి తమవంతుగా కృషి చేస్తామని తెలిపారు. త్వరలోనే కళాశాల 70ఏళ్ళ వేడుక నిర్వహణకు తాత్కాలిక కమిటీ ఏర్పాటు చేసి, కార్యక్రమ విజయవంతానికి చేయవలసిన పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ సంధర్భంగా 1995-98బ్యాచ్ సివిల్ బ్రాంచ్ విద్యార్థుల తరుపున కళాశాల మహిళా వసతి గృహ ప్రాంగణంలో విద్యార్థినులకు యోగా వ్యాయామం క్రీడా కోర్టులను ఏర్పాటు చేయిస్తామని తెలియజేశారు. కళాశాల నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయింపు ఉత్తర్వులు రావడానికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి కళాశాల పూర్వ విద్యార్థి ఈవీ శ్రీనివాస రావుకి, కళాశాల ప్రిన్సిపాల్ డా. బైరి ప్రభాకర్ కి సమావేశం ద్వారా పూర్వ విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల పూర్వ విద్యార్థి కోస్గి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, వరంగల్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ రామా ప్రసాద్, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కోశాధికారి నాగరాజరావు, ఏఈఈల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాస్, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు దొడ్డిపల్లి కుమార్, పూర్ణ చందర్, పూదరి శ్రీకాంత్, వెంకన్న, ఆరిఫ్ ఖాన్, సామ్రాట్, శ్రీవిద్య తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌలు రైతు పంట ధ్వంసం



**- ట్రాక్టర్ తో పత్తి,మిర్చి చేలు తొక్కించిన గుర్తు తెలియని దుండగులు**

**- పోలీసులను ఆశ్రయించిన బాధితుడు**

**- మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం లో ఘటన**

మరిపెడ,నవంబర్ 10,మేజర్ న్యూస్(సూర్య):గుర్తు తెలియని దుండగులు మిర్చి పత్తి పంటతోపాటుగా కోళ్ల ఫారం గడ్డివామి ను ధ్వంసం చేసిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామంలో ఆలస్యంగా ఆదివారం వెలుగు చూసింది. బాధితుడు,బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. రాంపురం గ్రామానికి చెందిన కొంచెం లింగయ్య అదే గ్రామానికి చెందిన ఆవుల రమేష్ దగ్గర 18 ఎకరాల వ్యవసాయ భూమి కౌలుగా తీసుకొని గత ఐదేళ్లుగా సాగు చేసుకుంటున్నాడు. అయితే గత శుక్రవారం రాత్రి కొంతమంది దుండగులు కౌలు రైతు లింగయ్య సాగు చేసిన పంటను,గడ్డి వామి, నాటు కోళ్ల షెడ్డు పూర్తిగా ధ్వంసం చేశారు.కాగా భూ యజమానికి పాలుదారుల మధ్య ఉన్న తగాదాల నేపథ్యంలో యజమాని మీద కోపంతో రమేష్ పాలు దారులు తాను సాగు చేస్తున్న పంటను నాశనం చేసి కోళ్ల షెడ్డు,గడ్డివామి,నిల్వ ఉంచిన పత్తి సుమారు 10 క్వింటాళ్ల మేర ధ్వంసం చేసినట్లు కౌలు రైతు లింగయ్య ఆరోపించాడు.ఈ ధ్వంసంలో సుమారు తనకు రు.2 లక్షల మేర నష్టం వాటిల్లిందని ప్రభుత్వం అధికారులు స్పందించి చట్టపరంగా తనకు న్యాయం చేయాలని మరిపెడ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు ఘటనపై మరిపెడ ఎస్ హెచ్ ఓ బొలగాని సతీష్ విచారణ చేపట్టారు.



# నిజమైన అర్హులకు లబ్ధి చేకూరుతుంది

**- సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలి**

**- కాంగ్రెస్ శ్రేణులు అధికారులతో సమన్వయం చేసుకోవాలి**



మరిపెడ,నవంబర్ 10,మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మహబూబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు జర్పుల విజయ్ నాయక్ అన్నారు.ఆదివారం ఆయన అధికారులతో కలిసి ఇంటింటికి తిరిగి బాల్య తండా గ్రామ పంచాయతీ నందు ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా అన్ని వర్గాల కుటుంబ సభ్యులు సహకరించాలని ఆయన అన్నారు.సమగ్ర కుటుంబ సర్వేలతో సకల జనులకు మేలు జరుగుతుందని పేద బడుగు బలహీన వర్గాలకు తోడ్పాటునందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.బాల్య తండా గ్రామపంచాయతీలో వచ్చిన ఎన్యుమారేటర్లు కు సహకరించాలన్నారు. గ్రామాల్లో ప్రజలతో పాటు పట్టణాల్లో ఉన్న కుటుంబ సర్వే వివరాలు కూడా ఎన్యుమారేటర్లు అందించే విధంగా కృషి చేయాలని,ఈ సర్వే వివరాలతో రాష్ట్రవ్యాప్తంగా నిజమైన అర్హులకు లబ్ధి చేకూరుతుందని, నియోజకవర్గంలో పేదలకు చేయూతనిచ్చేందుకు ప్రజా నేత ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ఆహోర్నిశలు కృషి చేస్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు మరిపెడ మండల ఆర్ ఐ శరత్ చంద్ర,గుగులోతు పాపాలాల్, వీఆర్ఏ వినయ్ కుమార్,వారితో పాటు బాల్య తండా గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## పాన్ షాపు లలో పోలీసుల విస్తృత తనిఖీలు



దేవరుప్పుల నవంబర్ 10 (మేజర్ న్యూస్ సూర్య):పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలంలోని పలు పాన్ షాపు లలో ఎస్ఐ సృజన్ కుమార్ ఆదివారం తమ సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు చ్పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుట్కా తంబాకు ఇతర మత్తు పదార్ధాలను కలిపి అమ్ముతున్నారనే పక్క సమాచారం మేరకు తనిఖీ చేపట్టామన్నారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో గంజాయి కలిపి చాక్లెట్లు తయారు చేస్తూ.. అమ్మకాలు జరుపుతున్నారని, వాటిని అరికట్టే ప్రయత్నంలో భాగంగా ఈ తనిఖీలను నిర్వహిస్తున్నామని అన్నారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా పిల్లలపై తల్లిదండ్రుల పర్యవెక్షణ ఉండాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు గంజాయి అమ్మకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వాచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యక్తిగత సహాయకులు చిలుక టైటస్ మృతి



పెద్ద వంగర నవంబర్ 10సూర్య మేజర్ న్యూస్ పెద్ద వంగర మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ చిలుక టైటస్ మృతి అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు సాయంత్రం మరణించినందున పెద్దవంగర మండల బి ఆర్ ఎస్ పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ చింతిస్తున్నాము

# సంస్థాగత ఎన్నికల కోసం పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి




## కారు కాంగ్రెస్ పార్టీపై రాష్ట్ర ప్రజలు విసిగి పోయారు
## కార్యకర్తలకు రెండు పార్టీలలో అన్యాయమే జరుగుతుంది
## ప్రజలకైనా కార్యకర్తల కైనా బిజెపిలోనే సముచిత స్థానం
## బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్ ప్రతినిధి నవంబర్10 మేజర్ న్యూస్ (సూర్య) గత 11 సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో కారు పార్టీ కాంగ్రెస్ పార్టీతో ప్రజలు విసిగి పోయారని వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. ఆదివారం బిజెపి తెలంగాణ సంస్థాగత ఎన్నికల కోసం పార్టీ కార్యకర్తలను సిద్ధం చేయడానికి గంట రవికుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రాష్ట్ర శాఖ సూచన మేరకు సంస్థాగత ఎన్నికల పర్వం-2024, వరంగల్ జిల్లా స్థాయి కార్యశాల జిల్లా కార్యాలయం ధర్మారంలో నిర్వహించిన ఈ సమావేశానికి రాష్ట్ర క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర కన్వీనర్ మార్తినేని ధర్మారావు, బిజెపి జిల్లా సంస్థాగత ఎన్నికల అధికారి వేముల నరేందర్ రావు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వైద్యం అభివృద్ధి కుంటు పడుతుందని అక్రమ సంపాదనతో టిఆర్ఎస్, అవగాహన లేని ఆలోచనతో కాంగ్రెస్ తెలంగాణను మరో 10 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాయని అన్నారు. రాష్ట్రమైన దేశమైనా బీజేపీతోనే విద్యా వైద్యం అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా వారన్నారు. సంస్థాగత ఎన్నికలతో బిజెపి బలమేంటో చూపాలని కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, జి.రాణా ప్రతాప్ రెడ్డి, మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వంగాల సమ్మిరెడ్డి, ఎడ్ల అశోక్ రెడ్డి, నర్సంపేట కంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జిల్లా క్రియాశీలక ఇన్చార్జి ఎరుకుల రఘున రెడ్డి, జిల్లా సంస్థాగత ఎన్నికల సహా అధికారులు గడల కుమార్, గుడుపూడి రాధాకృష్ణ, రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మండల, డివిజన్ అధ్యక్షులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు,



# పంతాలు మాని నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ ఫెడరేషన్ కి పోరాడుదాం



నెల్లికుదురు నవంబర్10 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్రంలోని నాయిబ్రాహ్మణులు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు కోసం పంతాలు పట్టింపులు మాని కలిసికట్టుగా పోరాడుదాం అని నాయి బ్రాహ్మణ జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్ అన్నారు.ఆదివారం సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయి బ్రాహ్మణ సేవా సంఘంకార్పొరేషన్ ఏర్పాటు చేసికార్పొరేషన్ చైర్మన్ నియమించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ,తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘంకార్పొరేషన్ ని ఎందుకుఏర్పాటు చేయలేదో అనినాయి బ్రాహ్మణులు అందరూ కలిసికట్టుగా ప్రభుత్వాన్ని నిలదీయడానికి ముందుకు రావడం లేదని ప్రశ్నించారు.ఇప్పటికైనా నాయి బ్రాహ్మణ సోదరులందరూఎవరికి వారు కాకుండా అందరూ కలిసికట్టుగా పోరాడి నాయిబ్రాహ్మణ సేవా సంఘం కార్పొరేషన్ ని ఏర్పాటు చేసుకునే వరకు పోరాడుదాం అనిఅన్నారు.

## తేలుకాటుతో ఒక మహిళ మృతి
## పార్థివ దేహానికి పూలమాలవేసి
## నివాళులు అర్పించిన కట్కూరి




పరకాల రూరల్ నవంబర్ 10 మేజర్ న్యూస్: పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి మొగిలి వారి సతీమణి బండారి నిర్మల వయస్సు 50 తేలుకాటుతో మృతి చెందడం జరిగింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం శనివారం తన సొంత భూమిలో కలుపుతీస్తుండగా తేలు కుట్టడంతో హుటాహుటి నా కుటుంబ సభ్యులు పరకాల ప్రభుత్వ సివిల్ ఆసుపత్రికి తీసుకువెళ్లడంతో పరకాల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి పంపించడం జరిగింది. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మృతి చెందడం జరిగింది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు కలరు. నిర్మల మృతితో కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగారు. ఆదివారం పరకాల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి నిర్మల పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు కాంగ్రెస్ పార్టీ నిర్మల కుటుంబానికి అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్టీ నిర్మాణంపై ప్రతి నాయకుడు దృష్టి సారించాలి




## ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకుడు కొట్టే యోసేపు

ధర్మసాగర్ అక్టోబర్ 10 ( మెజర్ న్యూస్)బీపార్టీ నిర్మాణం, వైద్య, విద్య ,ఉపాధి భూమి, ఇల్లు సాధన అనే అంశాలపై డి.ఎస్.పి ( ధర్మ సమాజ్ పార్టీ) నాయకులు సమావేశం నిర్వహించారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలోని ముఖ్య నాయకులతో పార్టీ నిర్మాణం మరియు మా భూమి పాదయాత్ర విద్య,వైద్యం, తో ప్రజా సంఘం గా మనమే నిర్మించాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ బీసీ,ఎస్సీ,ఎస్టీ రాజ్యాధికార సాధన జేఏసీ కమిటీ నిర్మాణం కోసం సమావేశాలలో మాట్లాడుకోవడం జరిగింది.ఇక నుండి మండలంలో ధర్మసమాజ్ పార్టీ పేరుతో స్టాంప్స్ తయారు చేయించుకోవాలన్నారు. స్టాంప్స్ ని ప్రతి రికార్డులో తీర్మానించుకున్న తీర్మానాల పేజీ మీద సంతకాలు పెట్టుకున్న తర్వాత ఆ స్టాంపుని ఆ పేపర్ మీద వేయాల్సి ఉంటుందన్నారు. సభ్యత్వాలు, వాటి పుస్తకాలు, వాటి వివరాలు డబ్బులు అన్ని రాష్ట్ర కమిటీకి పంపాలని,ఇంతటితో సభ్యత్వాలు నమోదు కార్యక్రమాన్ని ఆపివేయాల్సి ఉందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల నాయకులతో చర్చ చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమైన వారు పార్టీలో చేరితే తప్ప, ప్రత్యేక సందర్భాల్లో తప్ప ఎవరికి సభ్యత్వం ఇవ్వకూడదని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండలం ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు గంగారపు ఎల్ల స్వామ, జిల్లా కోశాధికారి కొట్టే ఏసేబు, మండల ఉపాధ్యక్షులు ఎడ్ల రాజు మండల నాయకులు చిట్యాల దినేష్,మాదాసి కుమారస్వామి పాల్గొనడం జరిగినదిలి



## అప్పుల బాధతో రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య



పరకాల రూరల్ నవంబర్ 10 మేజర్ న్యూస్: నడి కూడ కూడకు చెందిన గోనెల రాములు వయస్సు 58 వృత్తి వ్యవసాయం. వీరికి ఒక కుమారుడు కూతురు కలరు కూతురు వివాహ నిమిత్తం ఆరు లక్షలు అప్పు కావడంతో అప్పులు కట్టలేక మనోవేదనతో తన వ్యవసాయ భూమి వద్దకు ఆదివారం ఉదయం వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. మృతుడి భార్య రమ వివరాల ప్రకారం అప్పుల బాధతో నా భర్త ఆదివారం తెల్లవారుజామున వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం జరిగిందని నా భర్త మృతి పట్ల నాకు కుటుంబ సభ్యులకు ఎలాంటి అనుమానం లేదు అని పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు .ఇంటికి పెద్ద మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోక సముద్రంలోమునిగిపోయారు